## అశ్వాపురం వేణుమాధవ్

# జీవితాన్ని జయించండి

... ఇది మా ఆకాంక్ష



నిజం అంటే నువ్వు చూసింది కాదు
నిజం అంటే నువ్వు నమ్మింది కాదు
నిజం అంటే నీకు తెలిసింది కాదు
ఎందుకంటే నీడ కూడా నిజం కాదు

Akanksha®

**JEEVITHANNI JAYINCHANDI**

BY

**A. VENUMADHAV**

Cell : 98480 19654

H.No. 12-11-193/1/N ,

Brahmana Basti, Warasiguda, Hyderabad.

akanksha9666@gmail.com

www.manrobo.com

First Edition : July 2019

Price : Rs. 60/-

Cover Page Concept

manrobo creations

DTP

**Akhilaja**

Cover Design

**Thirunahari Srikanth** Cell : 9490553331

Copies available at

kinige.com

manrobocrations@gmail.com

www.manrobo.com




## శాశ్వతం..అశాశ్వతం

నిజం అంటే నువ్వు చూసింది కాదు
నిజం అంటే నువ్వు నమ్మింది కాదు
నిజం అంటే నీకు తెలిసింది కాదు
ఎందుకంటే నీడ కూడా నిజం కాదు
ఒక్కోసారి ఒక్కోలా కనిపిస్తుంది...చీకటిలో మాయమవుతుంది
మనం శాశ్వతం అనేది నిజం కాదు..అశాశ్వతమైన జీవితాన్ని స్వార్థంతో
...ఈర్ష అసూయాద్వేషాలతో రగిలిపోతూ ...
ఉరుకులపరుగుల పోరాటంలో అలిసిపోతూ..
అపరిమితమైన సంపాదన కోసం..
పరిమితమైన జీవితంలోని విలువైన కాలాన్ని కోల్పోతున్నావు.
ప్రేమ శాశ్వతం... కీర్తి శాశ్వతం.. నీలోని మంచితనం శాశ్వతం.
ఇదే అసలు సిసలైన నిజం
వీటన్నింటి కన్నా బ్రతికినంత కాలం సంతృప్తిగా ఆనందంగా
బ్రతకాలనుకునే ఫిలాసఫీ శాశ్వతం



# ఓటమి అంటే ...

ఓడిపోవడం అంటే నీలో నీకు నమ్మకం లేకపోవడమే...

నా వల్ల కాదు ఐ కాంట్ అనుకుంటే నువ్వు ఓడిపోయినట్టే

" నేను చేయగలను..యస్. ఐ కెన్ : అనుకుంటే నువ్వు గెలిచినట్టే.

గోడకు కొట్టిన బంతి ఎంతవేగంగా కొడితే అంతే వేగంగా వెనక్కి తిరిగివస్తుంది. గెలుపును కసిగా విసిరితే అంతే వేగంగా కసిగా వెనక్కి వచ్చి చేరుతుంది.

బూమరాంగ్ గురిచూసి విసిరితే గమ్యాన్ని చేరి ,తిరిగి వెనక్కి వస్తుంది.

మనం కూడా గమ్యాన్ని చేరుకొని వెనక్కి వచ్చేయాలి..

ఇంకా ఇంకా అనుకుంటే అసంతృప్తితో డబ్బు కోసం పేరు ప్రతిష్టల కోసం అన్వేషిస్తూ వెళ్తే జీవితాన్ని..

జీవితంలోని విలువైన కాలాన్ని కోల్పోతావు.

కాలం విలువ తెలుసుకోవాలి..సమయాన్ని ఒడిసిపట్టుకోవాలి.



## వినదగునెవ్వరు చెప్పిన....

సుమతీ శతకాలు, వేమనపద్యాలు, సుభాషితాలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదివేవాళ్ళు ఎంతమంది?

చదివి అర్థం చేసుకునేవాళ్ళు ఎంతమంది?

అర్థం చేసుకుని ఆచరించి జీవితాన్ని జయించేవాళ్ళు ఎంతమంది?

"ఉప్పుకప్పురంబు..." చదివి లేదా బట్టీపట్టి పరీక్షల్లో రాసి, లేదా పాసైతే చాలు అనుకునేవాళ్లు ఎందరు?

ప్రతిజ్ఞ పాఠశాల అసెంబ్లీలో చదివి ఆ తరువాత అక్కడే మర్చిపోయామా? ఇంకా గుర్తుంచుకున్నామా ?

చదువులు అలంకారానికో...,

ఉద్యోగాల కల్పనకో మొక్కుబడిగా చదివితే "తుమ్మితే ఊడిపోయే ముక్కుల్లా" కొలువులు (ఉద్యోగాలు ఉంటాయి)

చదవటం మంచి లక్షణం

చదివినదనిని అర్థం చేసుకుని మంచిచెడ్డలు విశ్లేషించడం ఉత్తమ లక్షణం

విశ్లవెశించినవాటిలో మంచిని సంగ్రహించి చెడును త్యజించి ఆచరణలో పెట్టి జీవితాన్ని జయించడం అత్యుత్తమ లక్షణం.

ఉదయం నిద్రలేవగానే పేపర్లు తిరగేస్తాం...

గంటకోసారి టీవీల్లో వార్తలు చూస్తాం



# నీ విలువ నీకే తెలియదు

మన దేహం విలువైనది.

ఎందుకంటే ఒక పన్ను విడిపోతే కృత్రిమంగా పెట్టించుకోవాలంటే మూడునాలుగు వేలవుతుంది.

పన్నుపన్నుకీ పన్నులతో కలిపి డబ్బు రూపంలో వేల ఖర్చు..

కృత్రిమంగా కాలు అమర్చుకోవాలనే వేల రూపాయలు..

కిడ్నీకి లక్షలు..

ఇలా మన శరీరంలో మనం కోల్పోయే ప్రతీ ఒక అవయవానికి ఒక్కో రేటు.. ఒక్కో ధర... డబ్బు రూపంలో..

ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి మన శరీరంలో ఒక అవయవం కోల్పోయినప్పుడు, అనారోగ్యంతో హాస్పిటల్‌కు వెళ్ళినప్పుడు మన శరీరం విలువ తెలుస్తుంది.

చదవడానికి కన్ఫ్యూజన్‌గా అనిపిస్తుంది

అర్థం చేసుకోవడానికి సమయం పడుతుంది

అర్థమయ్యాక కూడా ఆలోచిస్తూనే ఉంటే మనం జీవితాన్ని వ్యర్థం చేసుకున్నట్టే.



# డెడికేషన్

అంకితభావం అనే పదంలోనే విజయం దాగి వుంది.

**మదర్ థెరిసా**

ప్రపంచానికి అమ్మ

భాషతో కులంతో మతంతో దేశంతో సంబంధం లేదు.

మన ఆశయం ఉన్నతంగా వున్నప్పుడు చరిత్ర మన ముందు మోకరిల్లుతుంది..తనలో కలుపుకుంటుంది.చరిత్రలో నిన్ను నిలబెడుతుంది...

పేదజనులకు నిస్సహాయులకు మదర్ థెరిసా దైవంతో సమానం. ఆమె నిరాండంబర జీవితం పేద ప్రజలకు నిస్సహాయులకు అంకితం.

తనలోని అంకితభావమే ఎందరికో స్ఫూర్తిని ఇస్తుంది.

అందుకే మరణించినా ఆమె మన మనసుల్లో బ్రతికే వుంది.

అంకితభావముతో మీరు పనిచేస్తే...

మీరు చరిత్రలో నిలుపుకున్న ఖ్యాతి ముందుతరాలకు ఆదర్శం అవుతుంది.

**వారెన్ బఫెట్**

ప్రపంచంలో అత్యధిక సంపన్నుడు...గొప్ప బిజినెస్ మాగ్నెట్. అంకిత భావంతో పనిచేసి తన వ్యాపారప్రపంచాన్ని ప్రపంచం నలుమూలలకు విస్తరించాడు. అదే అంకితభావంతో పేదప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jeevitanni+Jayinchandi**

* * *